పాలడుగు వెంకటేశ్వరరావు

# 'అటూ.... ఇటూ'

మన ఆనందరావుకి ఆఫీసే ఇల్లు! ఆఫీసు ఫైళ్ళే లోకం! ఆఫీసు వ్యవహారాలే ప్రపంచం!! అందువల్ల... మరి ఇంకా పెళ్ళికాని కుర్రవాడే గనుక, ఒక మంచి ముహూర్తం చూసి ఆనందరావుకి ఆఫీసునిచ్చి పెళ్ళిచేస్తే అక్షింతలు వేసి సంతోషించ వచ్చు మనందరమూ...' అని జోకుతాడు డి. ఆర్. సుబ్బారావు. సుబ్బారావు ఆ ఆఫీసులో సీనియర్ పోస్టు. రేపో, పై ఏడాదో ప్రమోషన్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నవాడు. దేవుడు చల్లగా చూస్తే ఆ ఆఫీసుకే ఆఫీసరుగా వస్తానని ఎన్నో కలలు కంటున్నవాడు. అయితే సుబ్బారావు, టైమింగ్సు విషయంలో స్ట్రిక్టు! పదిన్నరకి ముందూ, అయిదు తర్వాతా అతను ఆఫీసు వ్యవహారాలు కనడు, వినడు, మాట్లాడడు కూడా. ఇంట్లో ఉన్న ఆఫీసురు అప్పారావుకి ఆ ఉదయమే హెడ్డాఫీసు నుంచి ఫోను వచ్చింది.

కంపెనీ ఛైర్మను గారే స్వయంగా ఫోను చేశాడు. ఒక ముఖ్యమయిన విషయం గురించి, ఆ బ్రాంచినుండి రావలసిన ఆ కీలకసమాచారం పంపిచాడు గదా... అని అప్పారావుని అడిగాడు, అంతే! అప్పుడు మొదలైంది కథ! అసలే అప్పారావుకి కంగారు ఎక్కువ. కంగారులో అతను బిగ్గరగా మాట్లాడతాడు. అప్పుడు అతడు ఏం మాట్లాడుతున్నాడో అతనికే తెలియదు. ఛైర్మను గారి ఫోను దెబ్బకి కంగారు పడిన అప్పారావు వెంటనే ఆఫీసుకి ఫోను చేయగా... ఆనందరావు దొరికాడు.

'ఆ మార్కెట్ ఎనాలిసిస్ గురించి రిపోర్టు పంపమని వాళ్ళు అడిగి ఎన్నాళ్ళయ్యింది?! ఈ ఆఫీసులో మీరంతా ఏం చేస్తున్నారా? నిద్ర పోతున్నారా? విషయం ఛైర్మన్ దాకా వెళ్ళింది! డిస్మిస్ అయి పోతారు జాగ్రత్త! అసలు ఏమనుకుంటున్నారు మీరు నా గురించి!...' అని ఫోనులో [illegible] ఇంట్లో పిందులున్నా తొక్కాడు.

'సార్ నన్ను చెప్పనిస్తారా? కాస్త...' అన్నాడు ఆనందరావు... 'నా మాట ఒక్కసారి వింటారా?' 'వినను! చెప్పనివ్వను. నాకు ఎవ్వరూ ఏమీ చెప్పనవసరం లేదు. నేను విననవసరమూ లేదు. ఈ ఆఫీసు గబ్బు పట్టి పోతూంది. మిమ్మల్ని ఆ భగవంతుడు కూడా బాగు చెయ్యలేడు. ఇక నావల్లగాదు. మీఇష్టం. ఏమయి పోతారో ఏం చేస్తారో అనేది, ఎవరికి వాళ్ళు నిర్ణయించుకోండి... మీ ఖర్మ... యూస్ లెస్ స్టఫ్! మోస్ట్ ఇనెఫిషియెంట్...

'సార్...! మీరలా అనటం అన్యాయం సార్...!'

'మరి మాట్లాడకు: నేను అరగంటలో వస్తున్నాను. ఆ రిపోర్టు ఫెయిర్ కాపీ నా సంతకానికి నా టేబుల్మీద రెడీగా ఉండాలి. ఏం చేస్తావో నాకనవసరం. వెంటనే స్పెషల్ మెసెంజర్ ద్వారా రిపోర్టు హెడ్డాఫీసుకి పంపాలి... లేకపోతే అంతా డిస్మిస్... టుష్'...

'అయ్యో...'

'అయ్యో లేదు గొయ్యో లేదు. ఇట్లాంటి మాటలతో నన్ను బోల్తా కొట్టించటం నీ వల్ల కాదు గదా... నిన్ను పుట్టించిన వాడి వల్ల కూడా కాదు, నేనసలే యముణ్ణి! ఆ'

'అయ్యో. తమరు బాగా కోపంమీద ఉన్నట్లున్నారు. అందుకనేనేమో నా మాట వినిపించుకోవటానికి ఇష్టపట్టం లేదు. అది నా దురదృష్టం!

'నేను మాటల మనిషిని కాదు; చేతల మనిషిని. ఆ సంగతి నీకు తెలీదా, ఆనంద రావ్!?'

'చిత్తం'

'అందువలన ఇక ఫోను పెట్టేసి పని సంగతి చూడు. పని విషయంలో నేను చాలా స్ట్రిక్టని మీకు తెలుసుకదా. ఒక అరగంటలో నీ సంగతి తేల్చేస్తా' అని ఘీంకరించి, ఫోను పెట్టేశాడు అప్పారావు ఏమీ వినిపించుకోకుండా!

'ఏమిటి అలా పిచ్చిగా అరుస్తున్నారూ!... అని [illegible]ంచింది అప్పుడే లోపల్నించి ఆ గదిలోకి వచ్చిన కాంతం. కాంతం అప్పారావు శ్రీమతి. [illegible]గా పాంటూ షర్టు వేసుకుంటున్న అప్పారావుని చూసి ఆశ్చర్య[illegible] 'ఇప్పుడేగా స్నానం చేశారూ! ఆ చెమట్లేమిటీ? ఏమయ్యిం[illegible]' అని అడిగింది కాంతం.

అంతలో ఫోను మ్రోగింది. కాంతం ఫోను అందుకుంది. 'హలో' అంది 'నమస్కారం మేడం. నేను ఆనందరావుని ఆఫీసు నుండి మాట్లాడుతున్నాను.'

'ఓ! నువ్వటయ్యా! ఏంటి సంగతీ అంది కాంతం వాత్సల్యంగా.

'మేడం సారు ఎట్లాఉన్నారూ!' అని అడిగాడు ఆనందరావు.

'ఏమిటో తెగ కంగారుగా ఉన్నారయ్యా. అసలే బీ.పీ మనిషి! పిచ్చి కోపంతో తిక్క తిక్కగా ఉన్నారు. ఏమిటో సంగతీ! ఏమయ్యిందీ?' అంది కాంతం.

'ఏదో ఇన్ఫర్మేషన్ గురించి ఛైర్మన్‌గారు ఫోను చేశారట. ఆ రిపోర్టు మన దగ్గరనుంచి ఎప్పుడో వెళ్ళింది. ఆ సంగతి చెప్పటానికి నాకు అవకాశం ఇవ్వలేదు సారు. మీరయినా ఈ సంగతి బాసుకి చెప్పి శాంతింప జెయ్యండి. ప్లీజ్ లేకపోతే ఇబ్బంది పడి పోతారు ఆయన.'

'అలాగే లేవయ్యా, అయితే ఇప్పటిదాకా ఆయన ఫోన్లో ఎగిరిగంతులేసింది మీమీదేనా?' అని నవ్వి ఫోను పెట్టేసింది కాంతం.

'ఎవరూ, ఫోనూ!' అన్నాడు యథాలాపంగా ఆఫీసుకి బయలు దేరటానికి ఉపక్రమిస్తూ అప్పారావు.

'రాండి. బ్రేక్‌ఫాస్టు రెడీగా ఉంది.' అంది తన ధోరణిలో కాంతం కమాండింగ్‌గా, అవకాశం లేదు! అవసరం లేదు. అర్జంటుగా ఆఫీసుకి పోవాలి.' అన్నాడు అప్పారావు విరసంగా.

'అర్జంటు లేదు గాడిదగుడ్డూ లేదు. మాట్లాడకుండా నాతోపాటు డైనింగురూంలోకి రాండి' అని అప్పారావుని చెయ్యిపట్టుకుంది కాంతం. అరెస్టయినట్లయి పోయాడు.

'పకి పురుషుడికి బోల్డు పనులుంటాయి కాంతం. ఇట్లా బలాత్కారం చేసి పురుషుని యొక్క పురోగతికి అడ్డు కట్ట వేయటం పతివ్రతగా నీకు తగదు' అన్నాడు విచారంగానే అప్పారావు.

'మహా ఏంటి పెద్ద పెద్ద మాటలు వదులుతున్నారూ!? ఛైర్మను నుండీ ఫోను వస్తే అంతగా 'డిప్రెస్' అవ్వాలా?! ఆరోగ్యం చెడగొట్టుకోవాలా? పిచ్చి పిచ్చిగా కేకలు పెట్టాలా?' అంది కాంతం.

'నీకు తెలీదుకాంతం'

'నాకు తెలుసు లెండి. మీరు ముందు నాకు భర్త. ఆ తర్వాతే ఆఫీసరు. ఆ మురదష్టపు ఆఫీసు వ్యవహారాల గురించి మీరు ఇట్లా అయిపోవటం నేను సహించలేను. మీ క్షేమమే నాకు ముఖ్యం. ఈ సంసార బాధ్యతని మీరు ఎట్లా కాదంటారూ? బోడి ఆఫీసూ, మీరూను. ఇక మాట్లాడక, బుద్ధిగా వచ్చి నేను చెప్పినట్లు చెయ్యండి' అని కాంతం శాసించింది.

నిస్సహాయంగా ఆమె ననుసరించాడు అప్పారావు. కాంతం మొదట్నుండీ అంతే. జగమొండి! అతను ఆ తర్వాత... గంటగ్గానీ... ఇంటినుండి బయటపడలేదు. పూర్తిగా కూలయి అప్పటికి మామూలుగా అయిపోయి ఉన్నా డప్పారావు అప్పుడు. అదంతా కాంతం చాకచక్యత. కారు దిగి తిన్నగా ఆఫీసులోకి అడుగుపెట్టగానే... ఆ రిపోర్టు గురించి జ్ఞాపకం వచ్చింది అప్పారావుకి. బెల్ కొట్టి సుబ్బారావుని పిలిపించాడు, ఆ రిపోర్టు గురించి అడిగాడు తీవ్రంగానే.

'నాకు తెలీదండి' అన్నాడు సుబ్బారావు తాపీగా లెక్కలేకుండా, కిళ్ళీ నములుతూ.

'ఇది ఏం తెలుసా, మీకూ?' అని ఎగిరి పడ్డాడు అప్పారావు. పిచ్చిగా ఘీంకరించాడు.

'మీరు ఆఫీసరు గనుక అల్లా ఎగరటానికి మీకు హక్కుందేమో నాకు అయితే తెలీదు గానండీ...'

''వ్వాట్?!' గుడ్లుఉరిమాడు అప్పారావు. బీ.పీ రైజయి పోతూంది!

'ఈ సబ్జక్టు మిస్ సబిత డీల్ చేస్తుందన్న విషయం మాత్రం నాకు బాగా తెలుసండి' అన్నాడు సుబ్బారావు తాపీగా. సబితది ఆనందరావు సెక్షను అండీ' అన్నాడు మళ్ళీ.

'యూ కేన్ గో' విసురుగా అన్నాడు అప్పారావు, నిప్పులు తొక్కినట్లుగా. చాటుగా కిసుక్కున నవ్వి, 'థాంక్యూసర్.' అని సుబ్బారావు బయటికి వచ్చాడు. సబితకి కబురు వెళ్ళింది. సబిత కాంతంకి పిన్నికూతురు. ఆమె అదే ఆఫీసులో పని చెయ్యటం అన్నది యాదృచ్ఛికం, సబితకి ఇంకా పెళ్ళి కాలేదు. తెలుగు నవలల హీరో కోసం కలలు కంటుంది ఆమె.

'బావా! పిలిచారా' అంటూ వచ్చిన సబితని, ఆ రిపోర్టు గురించే సూటిగా అడిగాడు అప్పారావు. అతని ముఖ కవళికలు భీకరాకారం సంతరించుకుని ఉన్నాయి.



ఎప్పుడూ వయసు మిస మిసంతో ఏదో లోకాల్లో తేలిపోతున్నట్లు ఉండే సవితకి గుర్తు రావటం లేదు, ఆ సంగతి వెంటనే. అందుకే తడబడింది ఆ క్షణాన.

...సవిత ఆనందరావు సెక్షనులోనే పనిచేస్తూ ఉంటుంది. ఆనందరావుకి ఆ రిపోర్టు ప్రాముఖ్యం గురించి తెలుసు. అందుకే ఆమెని 'పర్స్యూ' చేశాడు. అప్పుడు టైం సాయంత్రం, ఆరుయినిముషాలు తక్కువ అయిదు, ఆమె ఇంటికి వెళ్ళే ప్రయత్నంలో ఉంది. అందుకని... 'రేపు పుటప్ చేస్తానండి' అంది ఆ రోజు ఆనందరావుతో కాజువల్‌గా.

చూడండి మిస్ సవితా! ఈ రిపోర్టు చాలా ముఖ్యమయినది. అర్జంటు కూడా. రేపటికి వాయిదా వేద్దామంటే కుదరదు. దయచేసి ఒక గంటసేపు నాతో కూర్చోండి. ఇన్ఫర్మేషన్ అంతా ఉందిగదా. కంపయిల్ చేసి రిపోర్టు రాద్దాం. అని బ్రతిమాలాడు ఆనందరావు.

'అంత అర్జంటయితే మీరే చేసుకోండి. అంతే గాని ఇలా అవుటాఫ్ ఆఫీసవర్సులో మీరు లేడీస్‌ని ఇబ్బంది పెట్టటం జెంటిల్మన్ లక్షణం గాదు.' అని తిరస్కరించి వెళ్ళిపోయిందానాడు సవిత.

అప్పుడు తను ఒక్కడే కూర్చుని జాగ్రత్తగా రిపోర్టు తయారు చేసి ఆఫీసరు సంతకానికి తీసుకెళ్ళాడు ఆనందరావు.

ఆ రిపోర్టు చూసి ఎగిరిపడ్డాడు అప్పారావు.

'ఏమి రిపోర్టయ్యా ఇదీ?' అని చిందులు వేశాడు.

'నాకేం నచ్చలేదు. ఇది చూసి ఎం.డీ. నవ్వుకుంటాడు. నేను ఫూల్ ననుకుంటాడు.' అని కేకలు పెట్టాడు.

'రిపోర్టు పూర్తిగా చదవండి సార్. కావాలంటే మీ ఇష్ట ప్రకారంగానే మారుద్దాం.' అని ఇవతలకి వచ్చాడు, ఆనందరావు.

అరగంట తర్వాత లోపలికి రమ్మని కబురు వచ్చింది, ఆనందరావుకి. కూల్‌గా తాపీగా ఉన్నాడు! అప్పుడు, అప్పారావు. ఆనందరావుని కూర్చోమని చెప్పి చిరునవ్వు నవ్వాడు. కాఫీలు తెప్పించాడు. కొత్త అవతారం ఎత్తినట్టు అగుపించాడు.

'ఈ రిపోర్టు నువ్వే తయారు చేసినట్లుంది! మొత్తం చూశాను. సజెషన్సు 'నావల్'గా ఉన్నాయి. ఇట్లాగే పంపించేద్దామంటావా?' అన్నాడు. గబ గబా పరపరా సంతకాలు పెట్టేసి వెంటనే పంపించేయ్యండి.' అని చేతికిచ్చాడు. ఆనందరావు లేచి ఇవతలికి రాబోతుంటే...



## మాధురీ 'మానవహత్య'

నెంబర్ వన్ హీరోయిన్ మాధురీ దీక్షిత్ శేఖర్ సుమన్ జంటగా 'మానవ హత్య' అనే సినిమాలో నటించింది. సినిమా కూడా పూర్తయింది కానీ, ఇంకా వెలుగు చూడలేదు.

"చూడదు కూడా' అంటున్నాడు శేఖర్ సుమన్. ఎందుకంటే ఇప్పుడు మాధురీకి ఉన్న ఇమేజ్‌కి ఈ సినిమా రిలీజయితే 'డామేజింగ్'గా ఉంటుందంటున్నాడు.

ఎంత డామేజో ఈ స్టిల్ చూస్తే తెలియడంలా. ఇక వీడియోల్లో నయినా చూడాలి.

కాస్సేపు ఉండవయ్యా' అన్నాడు. రాత్రి పది గంటలవ్వటంతో ఆఫీసులో, వాళ్ళు ఇద్దరూ, వాచ్‌మెన్నూ తప్ప వేరే ఎవ్వరూ లేరు.

'మనం ఇన్నాళ్ళ నుంచీ కలిసిపని చేస్తున్నాం గదా. ఆనంద్! నాగురించి నీకేమనిపిస్తుందీ!' అని అడిగాడు. ఆనందరావు చిరునవ్వు నవ్వాడు ఆ ప్రశ్నకి.

'నేనే కాస్సేపు పిచ్చాపాటిగా లోకాభి రామాయణం నడిపి... సాలోచనగా అన్నాడప్పారావు' నేను తొందరపాటు మనిషిని. అనవసరంగానే బీ.పి రైజవుతుంది నాకు. అప్పుడు అరుస్తాను. ఆ తర్వాత నిదానంగా ఆలోచిస్తే అనిపిస్తుంది. నేనలా ప్రవర్తించటం అన్నది అసలు సంస్కారవంతం కాదేమోనని, కానీ, మళ్ళీ మామూలే. అది నా బలహీనత.'


'ఒక బాధ్యత గల ఆఫీసరు టెన్షనుకి గురయినప్పుడు అలా జరగొచ్చు సార్' అన్నాడు, ఆనందరావు. ఆ మాట అప్పారావుకి సాంత్వన కలిగించింది. కాసేపు ఆలోచనల్లో పడి... 'ఉన్నమాట చెప్తున్నాను. ఆనందరావు! పనిలో నిన్ను మించిన మొనగాడు ఈ ఆఫీసులో లేడు. అయినా నీలో ఆ టెక్కు లేదు. దేనికీ తొందర పడవు. మాట ఏమాత్రం జారవు. నిదానం శాంత స్వభావం. మనిషన్నవాడికి శాంతమే శ్రీరామ రక్ష! ఇంత చిన్నవయసులో ఆ లక్షణం ఎట్లా అలవడిందయ్యా నీకూ?!' ఎప్రీషియేటివ్‌గా అన్నాడు అప్పారావు. ఆనందరావు సిగ్గుపడ్డాడు ఆ మాటలకి. ఆనందరావుని అట్లా చూసి అప్పారావు ముచ్చట పడ్డాడు. 'నిజం చెప్తున్నాను. నాకే గనక కూతురు ఉండి ఉంటే, బలవంతంగా నయినా నిన్ను నా అల్లుణ్ణి చేసుకునేవాణ్ణి ఆనందరావు, పిల్లలు సుఖమేగదా కన్నవాళ్ళు కోరుకునేది!... ఆఫీసరు తెరని తొలగించి అప్పారావు మనసు విప్పాడు చివరికి...

'సర్లే ఇక వెళదాం, ప్రొద్దుపోయింది గదా.' అని లేచాడు అప్పారావు.

'అయితే... ఒక్కమాట. ఇప్పుడు నేను నీతో మాట్లాడిందంతా అవుటాఫ్ రికార్డు ఇవి కేవలం అప్పారావు అనే పెద్దమనిషి,ఆనందరావు అనే యంగ్‌మాన్‌కి 'గుడ్ మూడ్'లో మనసు విప్పి చెప్పుకున్న మాటలు. కానీ... ఆఫీసు విషయాలల్లో మాత్రం నేను చండప్రచండుణ్ణే. ఆనంద్! అందువల్ల ఇదంతా మర్చిపో. దేని దారి దానిదే గదా.' అని దులపరించుకున్న దుమ్ములా కారు ఎక్కటానికి వెళ్ళిపోయాడప్పారావు చరచరా. ఆశ్చర్యపడటం...

అప్పుడు... ఆనందరావు వంతయింది!

...అది రెండు నెలలనాటి ముచ్చట. అప్పా



రావు మర్చి పోయాడు ఆ సంగతి... ఆ పరిస్థితిలో సబితని చూసి అప్పారావుకి చిరాకనిపించింది. ఛైర్మన్‌గారి నుండి మళ్లీ ఫోను వచ్చే అవకాశముంది. అప్పారావుకి నరాల్లో రక్తం ఉడుకెత్తింది. ఆనందరావుకి కబురెళ్ళింది, రమ్మని.

ఆనందరావు ఆఫీసరురూములోకి అడుగెట్టే సరికి అప్పారావు గర్జిస్తున్నాడు సింహంలాగా.

'సబితా! నిన్ను డిస్మిస్ చేస్తున్నాను' అన్నాడు అప్పారావు, సబిత గజ గజలాడుతోంది. ఆయనకి ఆనందరావు విష్ చేశాడు. అది ఇగ్నోర్ చేస్తూ... 'ఆనందరావు! నీ మీద హెడ్డాఫీసుకి యాడ్వర్స్ రిపోర్టు పంపిస్తున్నాను. అని ప్రకటించి, క్రూరంగా చూశాడు. సబిత చెమట్లతో తడిసిపోతూంది! 'ఇంతకీ మా తప్పేమిటి, సార్?' అని అడిగాడు ఆనందరావు కూల్‌గా.

'మార్కెట్ ఎనాలిసిస్ గురించిన రిపోర్టు హెడ్డాఫీసుకి పంపించక పోవటానికి మీ ఇద్దరూ బాధ్యులు. ఆ కారణంగా శిక్షార్హులు. విషయం ఛైర్మన్ గారి దాకా వెళ్ళింది!' ప్రకటించాడు అప్పారావు.

'ఒక్కసారి ఈ ఫైలు కామ్‌గా చూడండి సార్.' అని ఫైలుని అప్పారావు ముందుంచాడు, ఆనందరావు. అది చూసి అప్పారావు కళ్ళు విప్పారాయి! గంభీరంగా ఒక చూపు చూసి...

'ఆల్రయిట్! మీరిద్దరూ వెళ్ళవచ్చు. అవసరమయితే పిలుస్తాను'... అని వాళ్ళని పంపించి, ఫైలు తిరగేశాడు అప్పారావు. అంతలో ఫోను మ్రోగింది. అన్నంత పనీ జరిగింది!

ఛైర్మన్ మాట్లాడుతున్నాడు. 'అప్పారావ్! కంగారు పడి ఫోను పెట్టెయ్యకు, ప్రొద్దుటి మాదిరిగా, చెప్పేది పూర్తిగా విను. మార్కెట్ ఎనాలిసిస్ మీద నీ రిపోర్టు ఆధారంగా మన కంపెనీ మార్కెట్ మీద ఎక్స్‌పరిమెంట్ చేసింది. గ్రాండ్ సక్సెస్. సేల్స్ కొద్దికాలంలోనే రెండింతలయ్యాయి. నీ వర్కుని గుర్తించి, డైరక్టర్ల బోర్డు నీకు ప్రమోషన్ ఇచ్చింది. ఆర్డర్సు వస్తున్నాయ్. నిన్ను హెడ్డాఫీసుకి వేశాం. ఇక పోతే నీ స్థానంలో ఒకరిని వెయ్యాలిగదా. ఆ ఛాయిస్ నీకే ఇస్తే బావుంటుందనిపించింది. వెంటనే ప్రపోజల్సు పంపించు. ఓ.కే! ఉంటాను మరి'

'థాంక్యూసార్! అలాగే సార్' అంటూ వణికే చేతుల్తో ఫోను పెట్టేశాడు అప్పారావు. రెండు గ్లాసులు నీళ్ళు తాగినా, అరగంటకి గాని మామూలు మనిషి కాలేక పోయాడు!

ఆ సాయంత్రం, ఇంటి ముందులాన్లో కుర్చీల్లో కూర్చుని, కాంతం అందించిన స్ట్రాంగ్ కాఫీని, ఆ విషయం తెలియక ముందు కాంతం



## ఖాన్ ఘనకార్యం

షారూక్ ఖాన్‌కి 'యాంగ్రీయంగ్ మాన్ అనే బిరుదుంది. దీన్ని సార్థకం చేసుకోవడానికన్నట్లుగా ఇటీవల ఖాన్ మద్రాసు ఎయిర్‌పోర్ట్‌లో ఓ సీన్ క్రియేట్ చేశాడు.

"'బాజీగార్' చిత్రం షూటింగ్ పూర్తి చేసికొని, బొంబాయి వెళ్లడానికి ఎయిర్‌పోర్ట్ కొస్తే, ఫ్లైట్ టిక్కెట్లన్నీ అయిపోయాయని చెప్పారట. చిర్రెత్తుకొచ్చిన ఖాన్, రన్‌వేకి అడ్డంగా పడుకొని "మా యూనిట్ లేకుండా ఫ్లైట్ ఎలా బొంబాయి చేరుతుందో చూస్తానని అనే సరికి సిబ్బంది చిరాకుపడి చివరకు ఆ యూనిట్ వారందరినీ వయా ఢిల్లీ వెళ్లే ఫ్లైట్‌లోకి ఎక్కించి పంపేసి ఊపిరి తీసుకున్నారట.

ఇది మన ఖాన్‌గారి ఘనకార్యం.

పెట్టిన చివాట్లనీ, తృప్తిగా 'స్వాహా' చేస్తూ... జరిగిన విషయాన్ని జరుగబోయేదాన్ని వివరంగా ఆమెకి ఎరుకపరిచాడు అప్పారావు. ఛైర్మన్‌తో ఆనాడు జరిగిన సంభాషణని గురించి సవిస్తరంగా వివరించాడు.

అంతా విని కాంతం అంది. 'సుబ్బారావు సీనియారిటీని కాదని, ఆనందరావుకి మీరు ప్రమోషన్ ఇప్పించటం సబబుగా ఉండదేమో? ఆలోచించారా?'

అప్పారావు ఖండితంగా అన్నాడు 'సీనియారిటీని పట్టుకుని వ్రేలాడితే అసలు ఎఫిషియన్సీ దెబ్బతింటుంది. కంపెనీకి వర్కు కావాలి. అది ఆనందరావులో ఉంది. అది గుర్తించబడింది. అంతేగాని, ఇందులో పార్షియాలిటీ లేదు.'

'అంతే నంటారా' అంది కాంతం, నవ్వి.

'అంతే వర్కు ఉండాలి గాని అది ఎవరివల్ల నయినా గుర్తించబడక తప్పదు'

'ఆ కారణంగానే కాబోలు మీ మరదలు అతన్ని వరించింది.' అంది కాంతం.

'ఏమిటే నువ్వనేది?' అన్నాడు అప్పారావు, ఆశ్చర్యంగా, కళ్ళు పెద్దవి చేసి.

'అవునండి! సబితా, ఆనందరావూ పెళ్ళి చేసుకోబోతున్నారు. సబిత ఆనందరావుని ప్రేమించింది. ఎంతసేపూ ఆఫీసు గొడవలేగాని ఇతర విషయాలు ఎప్పుడయినా పట్టించుకుంటేగా, మీకు తెలియటానికి?!' విస్ఫారంగా అంది కాంతం. అప్పారావు నవ్వుకున్నాడు.

'అదిగాదూ! పచ్చి మిరపకాయలాంటి సబితని పెళ్ళి చేసుకోవటానికి అసలు ఆనందరావు ఎట్లా ముందు కొచ్చాడా అని! ఇద్దరూ స్వభావపరంగా ఉత్తర దక్షిణ ధృవాలు గదా!?'

'దక్షిణ ధృవంలాంటి మిమ్మల్ని, ఉత్తర ధృవం లాంటి నేను ప్రేమించి, కాపాడుకుంటూ, సంసారం చేయటం లేదూ! అట్లాగే.' అంది కాంతం. ఆ మాటకి అప్పారావు మనసు ఆమె ఎడల కృతజ్ఞతతో నిండి పోయింది. ఆర్తంగా చూశాడు భార్య వైపు.

'అవును సార్! అందుకే అన్నారు. లవ్ ఈజ్ బ్లైండ్ అని' అంది కాంతం నవ్వి.

అప్పుడు కాంతం చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని, ఆమె కళ్ళల్లోకి దగ్గర్నుంచి చూశాడు అప్పారావు. అతని చూపుల్లో సంతృప్తి తొణికిసలాడింది.

